క్లుప్తంగా

నేడు డయల్ యువర్ డీఎం

గన్నవరం: స్థానిక ఆర్టీసీ డిపోలో సోమవారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించను న్నట్లు డిపో మేనేజర్ పి. శివాజీ ఆదివారం ప్రక టనలో తెలిపారు. డిపో నుంచి నడుపుతున్న బస్ సర్వీస్‌లకు సంబంధించి విలువైన సూచ నలు, సలహాలు, సమస్యలను 87909 96090 ఫోన్ చేసి తెలియజేయగలరని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని డిపో పరిధిలోని ప్రయాణి కులు సద్వినియోగం చేసుకోవాలని డీఎం కోరారు.

వైస్ హాస్పిటల్ ప్రారంభం



పెనమలూరు: కానూరు పంటకాలువ రోడ్డులో విజయవాడ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సర్జికల్ ఎక్స్ లెన్స్(వైస్) హాస్పిటల్ ఆదివారం ప్రారంభిం చారు. శ్రీపద్మావతి వెంకటేశ్వర ఫౌండేషన్ చైర్ పర్సన్ డాక్టర్ సుధా చదలవాడ జ్యోతి ప్ర జ్వలన చేసి ప్రారంభించారు. హాస్పిటల్ ఎండీ డాక్టర్ శ్రీరమ్య కంటిపూడి(ఓబీజీవై), సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ డాక్టర్ పవన్‌వెలినేని (ఏఐజీ, హైదరాబాద్) మాట్లాడుతూ తమ హాస్పిటల్లో 24 గంటల వైద్య సేవలు, గైనకాల జీ, పీడియాట్రిక్స్, యూరియాలజీ, ప్లాస్టిక్ సర్జరీ, రేడియాలజీ, ఈఎన్‌టీ, ఆర్థోపెడిక్స్, అత్యాధునిక ఇమేజ్ సిస్టమ్స్, ల్యాబ్ సదుపా యాలు ఉన్నాయని పేర్కొన్నారు. కార్యక్రమం లో మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు గద్దె రామమోహన్‌రావు, రాజగోపాల్ శ్రీరామ్, బోడెప్రసాద్, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ ఎస్.సుబ్బారావు, డాక్టర్ జయంతిరెడ్డి పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు

పెనమలూరు: కానూరులో వ్యక్తి అదృశ్యమైన ఘటనపై పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. పెనమలూరు పోలీసుల కథనం మేరకు కానూరు రేకుల మసీదుకు చెందిన షేక్ జరీనా భర్త షేక్ ఖాజాతో ఉంటోంది. భర్త వెల్డ ర్‌గా పని చేస్తాడు. భర్త మద్యానికి బానిసగా మారాడు. దీంతో ఇంట్లో గొడవలు జరుగుతు న్నాయి. కొద్ది రోజుల క్రితం భర్త బైక్ వేసుకుని ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో భార్య, బంధువులు ఖాజా కోసం అనేక ప్రాంతాల్లో వెతికారు. అతని జాడ తెలియకపోవటంతో భార్య జరీనా ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

ట్రాఫిక్ పెట్రోలింగ్ వాహనాలు ప్రారంభం



గన్నవరం: ట్రాఫిక్ సమస్యల తక్షణ పరిష్క రానికి పెట్రోలింగ్ వాహనాలను అందుబా టులోకి తీసుకొచ్చినట్లు డీఎస్పీ సీహెచ్. శ్రీని వాసరావు తెలిపారు. స్థానిక ఎయిర్‌పోర్ట్ వద్ద ట్రాఫిక్ పోలీస్ అవుట్‌పోస్ట్ వద్ద ఆది వారం గన్నవరం ట్రాఫిక్ పీఎస్‌కు కొత్తగా కేటాయించిన నాలుగు పెట్రోలింగ్ బైక్‌లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ నిత్యం రద్దీగా ఉండే చెన్నై-కోల్‌కత్తా జాతీయ రహదారిపై నిత్యం ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు సంభ విస్తున్నాయని తెలిపారు. అటువంటి సమ యాల్లో ట్రాఫిక్ పోలీసులు తక్షణం స్పందిం చేందుకు పెట్రోలింగ్ వాహనాలు దోహద పడతాయన్నారు. ఈ వాహనాల్లో ప్రజలకు సూచనలు ఇచ్చేందుకు వీలుగా పబ్లిక్ అడ్ర సింగ్ సిస్టం(మైక్), పోలీస్ సైరన్ వంటి సదుపాయలు కూడా ఉన్నాయని తెలిపారు. ట్రాఫిక్ పోలీసుల పరంగా ప్రజలకు మెరు గైన సేవలందించేందుకు ఈ బైక్‌లు ఉపయో గపడతాయన్నారు. లా అండ్ ఆర్డర్ సీఐ బీవీ. శివప్రసాద్, ట్రాఫిక్ సీఐ పెద్దిరాజు, ఎస్ఐ రాజేష్ పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీతిరుపతమ్మకు సారె సమర్పణ



గన్నవరం: స్థానిక పాతగన్నవరంలోని శ్రీలక్ష్మీ తిరుపతమ్మ ఆలయంలో ఆషాఢమాసం తొలి ఆదివారం సందర్భంగా అమ్మవారికి సారెను భక్తులు సమర్పించారు. తొలుత డప్పువాయి ద్యాలు, కోలాట నృత్య ప్రదర్శనల మధ్య అధిక సంఖ్యలో తరలివచ్చిన మహిళలు ఆషాఢ సారెతో గ్రామోత్సవంగా ఆలయానికి తరలివచ్చారు. అనంతరం గ్రామంలో అన్ని వర్గాల మహిళలు అమ్మవారికి సారెను సమ ర్పించారు. ప్రజలందరూ సుభిక్షంగా ఉం డాలని కోరుకుంటూ అమ్మవారికి పూజలు నిర్వహించారు. అంకమ్మతల్లికి తొలి భోనాన్ని భక్తులు సమర్పించారు. ఆలయ కమిటీ అధ్య క్షుడు జాస్తి శ్రీధర్, కమిటీ సభ్యులు ఫణిశేఖర్, శ్రీనివాసరావు, శ్రీని, నాని, గూడపాటి సీతారాంబాబు, జాస్తి అనంతలక్ష్మి, కాసన్నేని బుజ్జమ్మ, పొట్ల శివలీల, కొడాలి సంధ్యారాణి, టి. రత్నకుమారి, పడమట శోభరాణి, అల్లాపురం బేబి, మోదుగుమూడి రమాదేవి, పెడసనగంటి రామేశ్వరి పాల్గొన్నారు.

వంతెన నిర్మాణం కోసం ఎదురుచూపులు

బుడమేరు పొంగితే జక్కులనెక్కలం గ్రామస్తులకు ఇక్కట్లు



జక్కులనెక్కలం వద్ద బుడమేరుపై ఉన్న పాత వంతెన

గన్నవరం రూరల్: మండలంలోని జక్కులనెక్కలం గ్రామస్తులు బుడమేరుపై వంతెన నిర్మాణం కోసం దశాబ్దాలుగా ఎదురుచూస్తున్నారు. పాలకుల హామీలు, అధికారుల మాటలు విని విసుగెత్తిపో యారు. గన్నవరం మండలంలోని జక్కులనెక్కలం గ్రామం విజయవాడరూరల్ మండలం గూడవల్లిని ఆనుకుని ఉంది. జాతీయ రహదారి నుంచి కేవలం కిలో మీటరు దూరం లోపలకు ఉంటుంది. గూడవ ల్లి వద్ద జాతీయ రహదారి దిగి ఈ గ్రామంలోకి వెళ్లా లంటే బుడమేరు దాటాల్సిందే.

శిథిలావస్థకు చేరిన వంతెన

విజయవాడ నుంచి ప్రవహిస్తూ వచ్చే బుడమేరు దాటి జక్కులనెక్కలం గ్రామం వెళ్లాలంటే ఎన్నో ఏళ్ల క్రితం బుడమేరుపై నేలబారు వంతెన నిర్మించారు. కాలక్రమంలో అది శిథి లావస్థకు చేరింది. అంతేగాక అప్పట్లో ఎత్తుగా నిర్మించకపోవ టం శాపంగా మారింది. వంతెన దాటి గ్రామంలోని వెళ్లే రహదా రికి ఇరువైపులా వందలాది ఎకరాలు మాగాణి భూములు న్నాయి. చెరుకు తోటలున్నాయి. వెంచర్లు ఉన్నాయి. వ్యవసాయ కార్మి కులు పనుల కోసం వందల మంది ఈ వంతెనపై ప్రయాణం చేస్తుంటారు. అటువంటి వంతెన చిన్నపాటి వర్షాలకు వరదలకు మునిగిపోతోంది. బుడమేరు పొంగితే ఈ గ్రామానికి బాహ్య ప్రపంచంతో సం బంధాలు తెగిపోతాయి.



గుర్రపు డెక్కతో ఉన్న బుడమేరు మురుగునీరు

బుడమేరు వంతెనే శరణ్యం

జక్కులనెక్కలం గ్రామం నుంచి బయటకు రావా లంటే ఈ రోడ్డు, బుడ మేరు వంతెన మాత్రమే శరణ్యం అయితే ఈ వంతెన కొత్తగా ఎత్తుగా నిర్మిం చాలని ఆ గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ గ్రామానికి ఉత్తరం వైపు ఏలూరు కాలువ ప్రవహి స్తోంది. దానిపై కూడా వం తెన లేదు. బల్లకట్టు ప్రయాణంతో నెట్టుకొస్తు న్నారు. అందువల్ల తప్పకుండా బుడమేరుపై కొత్త వంతెన నిర్మించాల్సి ఉంది.

వినతులు సమర్పించినా ఫలితం శూన్యం

జక్కులనెక్కలం గ్రామానికి వచ్చిన అధికారులు, పాలకులను గ్రామస్తులు వందల సార్లు ఇక్కడ వం తెన నిర్మించాలని కోరారు. వారి గోడు పట్టించు కున్న వారు లేకపోయారని వాపోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుని బుడమేరుపై ఎత్తుగా వంతెన నిర్మించాలని గ్రామస్తులు కోరు తున్నారు. ఇటీవల వరదల సమయంలో జక్కు లనెక్కలం ఇతర గ్రామాలతో సంబంధాలు తెగి పోయాయి. చుట్టూ వరదతో వారం రోజులు పాట్లు పడ్డారు. పడవలపై అధికారులు గ్రామం లోకి వెళ్లి పునరావాస చర్యలు చేపట్టారు. అంతటి కష్టం అనుభవించే ఈ గ్రామస్తుల ఇబ్బందులు తీరాలంటే కొత్తగా వంతెన నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు.



కొత్త వంతెన మంజూరు చేయాలి

బుడమేరుపై కొత్త వంతెన నిర్మించాలి. వర దలు, వర్షాలు సమయంలో ఇప్పుడున్న వం తెన మునిగిపోతోంది. గ్రామానికి ఉన్న ఏకైక రోడ్డు మార్గం ఇదే.

ప్రభుత్వం చర్యలు తీసుకుని వంతెన మం జూరు చేయాలి. బుడమేరు వరదల సమ యంలో గ్రామంలోనే బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు.

– మల్లంపల్లి ఆంజనేయులు, సీపీఎం మండల కార్యదర్శి



ప్రభుత్వం స్పందించాలి

బుడమేరుపై వంతెన నిర్మాణం కోసం పలుమార్లు అర్జీలు అందజే శాం. అయినా ఫలితం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలి. చర్యలు తీసుకో వాలి.

– ఎస్.విశ్వనాథం, జక్కులనెక్కలం గ్రామస్తుడు

చిత్రలేఖనంలో శిక్షణ



కంకిపాడు: గ్రంథాలయ సంస్థ ఆదేశాలతో తెన్నేరు శాఖా గ్రంథాలయంలో ఆదివారం వీ లవ్ రీడింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఔత్సాహిక చిన్నారులకు మల్లేష్ చిత్రలేఖనం లో ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి ఎస్.సునీత మాట్లాడుతూ ప్రతి ఆదివారం వీ లవ్ రీడింగ్ కార్యక్రమం జరుగుతుందన్నారు. చదువుపై ఆసక్తి పెం పొందించేలా కార్యక్రమాలు కొనసాగుతాయ న్నారు.

నేత్ర పర్వంగా కూచిపూడి నృత్యాలు

విజయవాడ కల్చరల్: దృశ్యవేదిక ఆధ్వర్యంలో నెల వారీ కార్యక్రమంలో భాగంగా గాంధీనగ ర్‌లోని హనుమంతరాయ గ్రంథాలయంలో నాట్యాచార్యుడు ఆనంద్ బృందం ప్రదర్శిం చిన అంశాలు నేత్ర పర్వంగా సాగాయి. వినాయక కౌత్వం, ఆనంద తాండవం, రామా యణ శబ్దం, దశావతార శబ్దం, వచ్చెను అలివే లుమంగ అంశాలను సీహెచ్ నాద కీర్తిక, అమృత వర్షిణి, జయసాత్విక, పవన ప్ర త్యూష, అశ్విత, సిగ్ధ, రష్మిక, పావని, మీనాక్షి, భవ్యశ్రీ నృత్యాలను అభినయించారు.

గొల్లపూడి కాలువ నిర్వహణ ప్రశ్నార్థకం

విజయవాడరూరల్: గొల్లపూడి కాలువ నిర్వహణ ప్రశ్నార్థకంగా మారింది. ఖరీఫ్ సీజన్‌కు సంబంధిం చి గ్రామాల్లో రైతులు వ్యవసాయ పనులు ప్రారం భించినా ఏపీ ఐడీసీ కాలువ మరమ్మతుల పనులు ప్రారంభించక పోవడంతో ఆదివారం గొల్లపూడి పంపింగ్ స్కీమ్ వద్ద రైతులు సమావేశం నిర్వహిం చారు. ఈ సమావేశానికి గొల్లపూడి, జక్కంపూడి, అంబాపురం, పి.నైనవరం, పాతపాడు, విలేజి కం డ్రిక, నున్న గ్రామాల నుంచి రైతులు హాజరయ్యా రు.సెప్టెంబరులో సంభవించిన బుడమేరు వరద లకు కాలువ కట్టలు గండ్లు పడటం, పాముల కాలువ వద్ద సైఫన్ దెబ్బతింది. కాలువ మరమ్మతు లకు ఏపీ ఐడీసీ రూ.17 లక్షలతో అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి పంపించింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వ పరంగా కాలుకు సంబంధించిన మరమ్మతుల పనులకు శ్రీకారం చుట్టలేదు. రబీ సీజన్లో రైతులే ఎకరానికి వెయ్యి రూపాయలు వసూలు చేసి తాత్కాలికంగా పనులు చేయించి వరి పంట సాగు చేసుకున్నారు.

రైతుల సమావేశం

ఖరీఫ్ సీజన్ నాటికి ప్రభుత్వం కాలువ మర మ్మతులు చేస్తుందని ఎదురు చూస్తున్న రైతులకు ప్రభుత్వ నుంచి ఎలాంటి స్పందన కనిపించక పోవడంతో రైతులే సమావేశమయ్యారు. ఈ సమా వేశంలో కాలువ నిర్వహణతో పాటు గండ్లు పూడ్చ డం, సైఫన్ రీ కనస్ట్రక్షన్ చేయడం లాంటివి సమావే శంలో రైతులు చర్చించుకున్నారు. అయితే ఈ పనులు చేయడానికి ఏ గ్రామం నుంచి కూడా రైతులు ఆసక్తి చూపలేదు. దీంతో మరో రెండు రోజుల్లో మళ్లీ సమావేశం నిర్వహించుకునేలా వాయిదా వేసుకొని గొల్లపూడిలో టీడీపీ నాయ కుడు బొమ్మసాని సుబ్బారావు వద్ద కాలువ నిర్వ హణ విషయమై రైతులు చర్చించారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అమెరికా వెళ్లారని.. వచ్చిన తర్వాత మాట్లాడదామనుకున్నారు. ఎమ్మెల్యే వచ్చే వరకు ఖరీఫ్ సీజన్ ఆగుతుందా అని కొందరు రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ సమావేశంలో బొమ్మసాని పిచ్చయ్య, పొన్నం శ్రీనివాస్, భీమవ రపు అప్పిరెడ్డి, భీమవరపు సుబ్బారెడ్డి, దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, దావు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



గుర్రపుడెక్కతో నిండి ఉన్న గొల్లపూడి పంట కాలువ

కానూరు సబ్ డివిజన్‌కు గ్రహణం

- గుణదల విద్యుత్ శాఖ సబ్‌డివిజన్ రెండు ముక్కలు
- ఉయ్యూరు డివిజన్‌లోకి కానూరు

పెనమలూరు: విద్యుత్ శాఖ అనాలోచిత నిర్ణయా లతో విద్యుత్ వినియోగదారులకు పెద్ద శాపంగా మారింది. అర్బన్ పరిధిలో ఉన్న కానూరు విద్యుత్ శాఖ సబ్ డివిజన్‌ను రూరల్ పరిధిలో ఉన్న ఉయ్యూరు డివిజన్‌లోకి కలుపుతూ ఏపీసీపీడీ సీఎల్ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కానూరు సబ్‌డివిజన్‌లో పెద్ద ఎత్తున విద్యుత్ వినియోగదారులు ఉన్నా ప్రత్యేక డివిజన్ చేయ లేదు. కూటమి పాలన సక్రమంగా లేకపోవడంతో తాడిగడప మున్సిపాలిటీ, పెనమలూరు, కంకి పాడు మండలాలకు భవిష్యత్తు అంధకారంగా మారనుంది. వివరాల్లోకి వెళితే.. గుణదల డివిజన్ పరిధిలలో కానూరు సబ్‌డివిజన్ కింద కానూరు, పోరంకి, యనమలకుదురు, పెనమలూరు, కం కిపాడు సెక్షన్‌లు ఉన్నాయి. ఈ సెక్షన్‌ల పరిధిలో దాదాపు 1,45,000 విద్యుత్ కనెక్షన్‌లు ఉన్నాయి. జనాభా 5 లక్షలకు పైగా ఉంటారు. ప్రస్తుతం తాడిగడప మున్సిపాలటీ అర్బన్‌గా ఉండగా, పెన మలూరు, కంకిపాడు మండలాలు సెమీ అర్బన్ మండలాలుగా ఉన్నాయి. కానూరు ఆటోనగర్, పరి శ్రమలు, వాణిజ్య, గృహ వినియోగదారులు విద్యుత్ వినియోగం ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉం డటంతో ఏపీసీపీడీసీఎల్‌కు మంచి ఆదాయం వస్తోంది. కానూరు సబ్‌డివిజన్ ఆదాయంలో ముందంజలో ఉంటుంది. ఈ ప్రాంతం అర్బన్‌గా ఉండటంతో విద్యుత్ కోతలు రూరల్ కంటే తక్కు వగా ఉంటున్నాయి. మొత్తం 20 సబ్‌స్టేషన్ల నుంచి విద్యుత్ సరఫరా జరుగుతుంది.



కానూరు సబ్ డివిజన్ కార్యాలయం

అనాలోచనతో విభజన

ఏపీసీపీడీసీఎల్ అధికారుల తాజా ఉత్తర్వుల్లో గుణ దల డివిజన్‌ను రెండు ముక్కలు చేశారు. కానూరు సబ్ డివిజన్‌ను ఉయ్యూరులో కలుపుతూ ఉత్త ర్వులు జారీ చేశారు. అయితే గన్నవరం, నున్న ప్రాంతాలను గుణదల డివిజన్‌లోనే ఉంచారు. గన్న వరం, నున్న, కానూరు సబ్ డివిజన్‌తో ఉన్న విద్యుత్ కనెక్షన్‌లు కలిపితే మొత్తం 1,97,000 విద్యుత్ కనెక్షన్‌లు అవుతాయి. ఈ లెక్కన తాడిగ డప మున్సిపాలిటీలో కొత్తగా విద్యుత్ డివిజన్ ఏర్పాటు చేయాల్సి ఉంది. ఇందుకు ఉదాహరణగా అమరావతిలో 1,30,000 విద్యుత్ కనెక్షన్‌లతో కొత్తగా డివిజన్ ఏర్పాటు చేశారు. అలాగే ఆరు సెక్ష న్లతో తక్కువ విద్యుత్ కనెక్షన్‌లు ఉన్న మంగళగిరికి కూడా కొత్తగా డివిజన్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అయితే తాడిగడప మున్సిపాలిటీకి ప్రత్యేకంగా డివిజన్ ఇవ్వకుండా ఉయ్యూరులో కల పటంతో విద్యుత్ వినియోగదారులు, ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు.

భవిష్యత్తు అంధకారమే

తాడిగడప మున్సిపాలిటీ, పెనమలూరు, కంకి పాడు మండలాలకు భవిష్యత్తు అంధకారం కానుం ది. గుణదల డివిజన్ 5 కిలో మీటర్ల దూరంలోనే ఉండటం, విద్యుత్ అంతరాయాలు ఏర్పడితే అధి కారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేయిస్తు న్నారు. ఇప్పుడు ఉయ్యూరు డివిజన్‌లో మార్చడం తో ఉయ్యూరు అతి పెద్ద డివిజన్‌గా మారనుంది. కానూరు నుంచి నాగాయలంక, కోడూరు సముద్ర ప్రాంతం వరకు డివిజన్ ఉంటుందని చెబుతు న్నారు. దీని వలన అనేక సమస్యలు వస్తాయని విని యోగదారులు వాపోతున్నారు.

తాడిగడప డివిజన్ చేయాలి

విద్యుత్ శాఖ ఉద్యోగులు మాట్లాడుతూ కానూరు సబ్ డివిజన్‌తోపాటు నున్న, గన్నవరం ప్రాంతాలు కలిపి తాడిగడప డివిజన్ చేయాలని డిమాండ్ చేస్తు న్నారు.ఉయ్యూరు డివిజన్‌లో కానూరు సబ్ డివిజ న్‌ను కలపటం వలన ఏపీఎస్‌పీడీసీఎల్‌కు లాభం కంటే నష్టమే ఎక్కువ జరుగుతుందని చెబు తున్నారు. అధికారులు తీసుకున్న తొందర పాటు నిర్ణయాన్ని పునరాలోచన చేయలని ఉద్యోగులు కోరుతున్నారు.

పెదపులిపాక-తాడిగడప రోడ్డు ధ్వంసం



జేసీబీతో గుంతలు సరి చేస్తున్న దృశ్యం



తాడిగడప వద్ద ఇసుక లారీల రాకపోకలతో ధ్వంసమైన రోడ్డు

చర్యలు తీసుకోని అధికారులు

పెనమలూరు: పెదపులపాక నుంచి తాడిగడపకు వచ్చే రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. గతంలో ఈ రోడ్డును ప్రధానమంత్రి సడక్ యోజన కింద నిర్మించారు. అయితే కృష్ణానది నుంచి భారీగా ఇసుక తరలించే లారీలు ఓవర్ లోడ్‌తో ఈ రోడ్డులో ప్రయాణించటంతో రోడ్డు పూర్తిగా ధ్వం సమైంది. సుమారు 40 టన్నుల ఓవర్ లోడ్‌తో ఈ రోడ్డులో ఇసుక లారీలు తిరగటంతో రోడ్డు గుంతలమయంగా మారింది. దీంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇకనన్న ఈ రోడ్డులో ఇసుక లారీలు రాకపోకలు నిషేధించాలని రెండు గ్రామాల ప్రజలు డిమాం డ్ చేస్తున్నారు. కాగా రోడ్డు పై భారీగా గుంతలు పడి వాహనాలు తిరగలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో పెదపులిపాక సర్పంచ్ గుంటూరు శ్రీనివాసాచౌదరి జేసీబీతో రోడ్డు చదును చేయించారు. ఈ రోడ్డు సగ భాగం తాడిగడప మున్సిపాలిటీలో ఉండగా మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసుకోకపోవటంతో సర్పంచ్ ముందుకు వచ్చి తాత్కాలికంగా గుంతల సమస్య పరిష్కరించారు. తాడిగడప నుంచి పెదపులిపాక శివారు వరకు రోడ్డు విస్తరించి కొత్తగా రోడ్డు వేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

సచివాలయ ఉద్యోగుల బదిలీలు

విజయవాడరూరల్: సచివాలయ ఉద్యోగుల బదిలీలు ఆదివారం కూడా కొనసాగాయి. విజయ వాడలోని పంచాయతీరాజ్ సూపరింటెండెంట్ ఇం జినీరు కార్యాలయం వద్ద రెండు రోజులుగా జరు గుతున్న బదిలీల కౌన్సెలింగ్ లో ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన ఇంజినీరింగ్ సహాయకులు హాజ రయ్యారు. సచివాలయాల్లో ఇంజినీరింగ్ సహాయ కులుగా ప్రభుత్వం నియమించిన సందర్భంలో ర్యాంకులను పరిగణనలోకి తీసుకుని ప్రస్తుత బదిలీల ప్రక్రియ కొనసాగుతోంది. ఒకే చోట ఐదేళ్లు పూర్తి చేసిన వారిని కచ్చితంగా బదిలీ చేస్తున్నారు.

మహాప్రస్థానం కవితా సంపుటి పెనుసంచలనం

విశ్రాంత కలెక్టర్ మహ్మద్ ఇంతియాజ్



విజయవాడ కల్చరల్: ప్రజాకవి శ్రీశ్రీ అని విశ్రాంత కలెక్టర్ మహ్మద్ ఇంతియాజ్ అన్నారు. జీఆర్‌కే పోలవరపు సాహితీ సమితి శ్రీశ్రీ సాహిత్యనిధి ఆధ్వర్యంలో న్యాయవాది వేములపాటి పట్టాభికి ఆత్మీయ సత్కారం, శ్రీశ్రీ మహాప్రస్థానం గ్రంథాల బహూకరణ కార్యక్రమాన్ని ఆదివారం విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ కార్యాలయంలో వేముల పాటి అనంతరామయ్య కళావేదికమీద నిర్వ హించారు. ఇంతియాజ్ మాట్లాడుతూ తెలుగు సాహిత్యంలో మహాప్రస్థానం కవితా సంపుటి పెనుసంచలనం కలిగించిందని చెప్పారు. సభకు అధ్యక్షత వహించిన నారాయణరావు మాట్లాడుతూ శ్రీశ్రీకి అంతరంగిక శిష్యులు కొంతమంది ఉన్నారని వారిలో అనంతరా మయ్య ఒకరన్నారు. శ్రీశ్రీ సాహిత్య నిధి నిర్వా హకుడు అశోక్ కుమార్ శ్రీశ్రీ సాహిత్యాన్ని అభిమానులకు అందిస్తునట్లు తెలిపారు.

రోడ్డు విస్తరణ ఎప్పటికి పూర్తయ్యేనో?

కంకిపాడు: రోడ్డు విస్తరణ పనులు ఎక్కడి గొంగళి అక్కడే అన్న చందంగా పడిఉన్నాయి. దీంతో ఎస్సీ కాలనీ ప్రాంత వాసులు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. వివరాల్లోకి వెళితే.. కంకిపాడు ఎస్సీ కాలనీ ప్రధాన రోడ్డును అభివృద్ధి చేసేందుకు పం చాయతీ నిధులు రూ.22 లక్షలతో పనులు చేప ట్టారు. ఎస్సీ కాలనీ చివరి వైపున సిమెంటు రోడ్డు విస్తరణ కూడా పూర్తి చేయాల్సి ఉంది. ఇందుకు గానూ రోడ్డు మార్జిన్‌లు తవ్వి, కంకరు లేయరు పోశారు. అక్కడి నుంచి పనులు ఒక్క అడుగు కూడా ముందుకు సాగటం లేదు. సుమారు నెల రోజులుగా ఎక్కడి పనులు అక్కడే ఉన్నాయి. రోడ్డు మార్జిన్‌లో ఉన్న విద్యుత్ స్తంభాలు రహదారి విస్త రణ పనులకు ఆటంకంగా మారాయి. విద్యుత్ శాఖను సమన్వయం చేసుకుని రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న స్తంభాలను తొలగించి ఆ ప్రాంతాన్ని సిమెంటు రోడ్డుగా విస్తరించాల్సి ఉంది. దారి పొడవునా సుమారు ఆరు విద్యుత్ స్తంభాలను మార్చాల్సి ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. స్తంభాల మార్పిడి జరగకపోవటంతో రోడ్డు విస్తరణ ఎప్పటికి పూర్తవుతుందో అర్థం కావటం లేదని ఎస్సీ కాలనీ ప్రాంత వాసులు వాపోతు న్నారు. రోడ్డు విస్తరణ పూర్తి చేయాలని వారు కోరుతున్నారు.



విస్తరణ చేపట్టాల్సిన రోడ్డు ప్రాంతం

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

పెనమలూరు: యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం తో జీవించగలుగుతారని ఎస్‌వీ గోసాల యోగా సేవా కేంద్రం గురువు మల్లా సుధాకర్ అన్నారు. చోడవరంలో ఆదివారం 71,72 యోగా శిక్షణ శిబి రాల ముగింపు, 73వ యోగా శిక్షణ ప్రారంభ కార్య క్రమంలో ఆయన ప్రసంగించారు. యోగా చేయ టం వలన ఆరోగ్యమే కాకుండా ఆనందంతో జీవిం చవచ్చని తెలిపారు. ఎందరో మహానుభావులు యోగాను అనుసరించారన్నారు. యోగా చేయటం వలన రోగ నిరోధక శక్తి పెరిగి వ్యాధులు రాకుండా నివారిస్తుందన్నారు. యోగా శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. 73వ ఉచిత యోగా శిక్షణ శిబిరం 28 రోజుల పాటు ఉంటుందని తెలిపారు. ఉదయం 5 నుంచి 7 గంటల వరకు శ్రీకోదండరా మాలయంలో శిక్షణ ఇస్తామని యోగా శిక్షకుడు నేరెళ్ల తులసీకృష్ణ, కొక్కిలిగడ్డ వెంకటకృష్ణ తెలి పారు.



యోగా శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేసిన గురువు సుధాకర్

జేఎల్‌ఎంపై చర్యలు తీసుకునేందుకు మీనమేషాలు?

గన్నవరం: అనధికారికంగా విద్యుత్ సరఫరా చేస్తూ విజిలెన్స్ అధికారులకు అడ్డంగా దొరికిపోయిన ఓ జూనియన్ లైన్‌మ్యాన్‌పై చర్యలు తీసుకోవడంలో ఆ శాఖ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఈ ఘటన జరిగి నెలలు గడుస్తున్నా అతనిపై కనీసం విచారణను కూడా పూర్తిచేయలేదు. దీంతో ఉన్నతా ధికారుల అండదండలు తనకు ఉన్నాయని ప్రచారం చేసుకుంటూ కొత్త కనెక్షన్ల మంజూరు పేరుతో వినియోగదారులను సదరు జేఎల్‌ఎం దోచుకుంటున్నాడు. ఈ ఉదంతం వీరవల్లి సబ్‌స్టే షన్ పరిధిలోని ఎ. సీతారాంపురం, ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామాల పరిధిలో చోటు చేసుకుంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో తేలప్రోలులో మూడు రోజుల పాటు శ్రీశ్రీశ్రీరంగమ్మ పేరంటా లమ్మ గుడి ఉత్సవాలు జరిగాయి. ఈ సంబరాల్లో ఏర్పాటు చేసిన ఫుడ్‌స్టాల్స్ నిర్వాహకులతో లోపా యికారి ఒప్పందం చేసుకున్న జూనియర్ లైన్ మ్యాన్ కె. రామాంజనేయులు అనాధికార విద్యుత్ సరఫరా చేశారు. పక్కా సమాచారం మేరకు విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేసి విద్యుత్ చౌర్యాన్ని గుర్తించి సదరు జేఎల్‌ఎం రామాంజనేయులపై కేసు నమోదు చేశారు. ఈ కేసు ఆధారంగా విద్యుత్ శాఖ అధికారులు శాఖా పరమైన విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాల్సి ఉంది. విజిలెన్స్ అధికారులు కూడా సమగ్ర వివ రాలతో జేఎల్‌ఎంపై చర్యలు కోరుతూ విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించాల్సి ఉంది.

పూర్తికాని విద్యుత్ శాఖ విచారణ

అయితే వివిధ కారణాలతో ఇంత వరకు విద్యుత్, విజిలెన్స్ విచారణ పూర్తికాలేదని ఆ శాఖల అధికా రులే చెబుతుండడం గమనర్హం. అధికారుల ఉదా సిన వైఖరి వల్ల సదరు జూనియర్ లైన్‌మ్యాన్ ఇష్టరా జ్యంగా వ్యవహరిస్తున్నారని ఏ. సీతారామపురం, తేలప్రోలు గ్రామాలకు చెందిన విద్యుత్ వినియోగ దారులు ఆరోపిస్తున్నారు. కొత్తగా విద్యుత్ కనెక్షన్లు మంజూరైన వారి నుంచి నిబంధనలు సాకుగా చూపుతూ ఒక్కొక్క కనెక్షన్‌కు రూ. 10 వేలు వరకు వసూలు చేస్తున్నట్లు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా గుడివాడ డివిజన్ విద్యుత్ శాఖ అధికారులు విచా రణ చేపట్టి జేఎల్‌ఎంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ఏఈ స్టేట్‌మెంట్ రికార్డు చేయాలి

అనధికార విద్యుత్ సరఫరా చేసిన జేఎల్‌ఎం రామాంజనేయులపై కేసు బుక్ చేశాం. ఈ కేసుకు సంబంధించి విచారణ దాదాపు పూర్తయింది. సంబంధిత ఏఈ స్టేట్‌మెంట్ రికార్డు చేయాల్సి ఉంది. అనంతరం నివే దికను ఉన్నతాధికారులకు అందజేస్తాం.

– భవాని, విజిలెన్స్ సీఐ

చర్యలు తీసుకుంటాం

ఏ. సీతారాంపురం జేఎల్‌ఎంపై నమోదైన కేసుపై విచారణ చేపట్టాం. ఈ ఘటనపై త్వరలో ఒక ఎంక్వయిరీ కమిటీ వేసి ఆతనిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటాం. కొత్త కనెక్షన్ల మంజూరులో జేఎల్‌ఎం అక్రమ వసూళ్లకు పాల్ప డుతున్నట్లుగా తమ దృష్టికి కూడా వచ్చింది.

– రామకృష్ణ, డీఈ, గుడివాడ డివిజన్

- కళాకారులు సాంస్కృతిక వారథులు

విజయవాడ కల్చరల్: కళాకారులు సాంస్కృ తిక వారథులని విశ్రాంత పోలీస్ అధికారి కె.డేవిడ్ రాజు తెలిపారు. డ్రీమ్ ఆడియో ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని కొతా పూర్ణానందం కళావేది కమీద ఆదివారం సినీ సంగీత విభావరి, గాయకుడు మేకల పురోషత్తమ ప్రసాద్‌కు బహుగళ కళానిధి పుర స్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. డేవి డ్‌రాజు, నరసింహా రావు పాల్గొన్నారు.